హైదరాబాద్ వార్త

కాసేపు మాయమైన నీడ

నగరంలో అరుదైన ఘట్టం ఆవిష్కృతం

హైదరాబాద్, మే 9 ప్రభాతవార్త : నగరంలో మంగళవారం మన నీడ మనకు కనిపించని అరుదైన ఘట్టం ఆవిష్కృతమైంది. మంగళవారం మధ్యాహ్నం 12.12 గంటల నుంచి 12.14 గంటల వరకు రెండు నిమిషాల వ్యవధిలో నీడ మాయమైంది. అంటే మన నీడ మనకు కనిపించలేదు ఆ రెండు నిమిషాలు. సూర్య కిరణాలు నిట్లనిలువుగా పడటం వల్ల ఇలా జరుగుతుందని సైంటిస్టులు చెబుతున్నారు. ఎండలో నిటారుగా (90 డిగ్రీల) ఉంచిన వస్తువుల మీద రెండు నిమిషాలు నీడ కనిపించదని బిర్లా సైన్స్ సెంటర్ అధికారులు అంతకుముందే తెలియజేశారు. ప్రతిరోజూ సూర్యుడు మధ్యాహ్నం తలమీదుగా వెళ్తున్నట్లు కన్పిస్తున్నా..జీరో షాడో ఉండదని అధికారులు చెప్పినట్లుగానే జరిగింది.సూర్య కిరణాలు నిట్టనిలువుగా పడటం వల్ల ఇలా జరిగిందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. "జీరో షాడో డే" సందర్భంగా బిర్లా సైన్స్ ప్లానిటోరియం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన ప్రదర్శనను పలువురు ఆసక్తిగా తిలకించారు. వైజ్ఞానిక ప్రపంచం జీరో షాడోగా పరిగణించే ఈ దృశ్యం..సూర్యుడి కిరణాలు నిట్టనిలువుగా ప్రసరించడం వల్ల జరుగుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఎండలో నిటారుగా (90 డిగ్రీలు) ఏదైనా వస్తువును ఉంచితే దానిపై రెండు నిమిషాల పాటు నీడ కనిపించదని నగరంలోని బిర్లా సైన్స్ సెంటర్ అధికారులు తెలిపారు. ఇదే విధంగా నగరంలో ఆగస్టు 3వ తేదీన కూడా "జీరో షాడో డే" ఏర్పడుతుందని బిర్లా సైన్స్ సెంటర్ టెక్నికల్ అధికారులు తెలిపారు. ఇటీవల బెంగళూరులోనూ ఈ ఖగోళ అద్భుతం కనిపించిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 25న మధ్యాహ్నం 12.17 గంటల సమయంలో రెండు నిమిషాల పాటు ఎండలో ఉన్న వస్తువులు, మనుషుల నీడ మాయమైంది.

రుచించని పండ్లు

ఫలాలపై రసాయనాల ప్రభావం

కృత్రిమంగా మగ్గబెడుతున్న వ్యాపారులు

సనత్‌నగర్‌లో పోలీసులు దాడులు

50 కేజీల కార్బైడ్, 960 కేజీల మామిడి పండ్లు సీజ్

హైదరాబాద్, మే 9 ప్రభాతవార్త : పసుపు పచ్చని మేనితో..చూడగానే చవులూరించే రూపంతో కనిపించే మామిడి పండ్లు కూడా మనల్ని మోసం చేస్తున్నాయి. తక్కువ కాలంలో సొమ్ము చేసుకుందామని కృత్రిమ పద్ధతిలో మామిడి పండ్లను మగ్గబెడుతున్న వ్యాపారుల తీరు వల్ల సహజమైన రుచులను ప్రజలు ఆస్వాదించలేకపోతున్నారు. పైగా రసాయనాలను ఇందుకోసం వాడుతుండటం వల్ల కొనుగోలు చేస్తున్న వారి ఆరోగ్యాలు కూడా దెబ్బతింటున్నాయి. పండు లోపల గుజ్జు అస్సలు మగ్గనే ఉండదు. అరటి పండ్ల పరిస్థితి అంతే..చూసేందుకు కలర్‌ఫుల్‌గా ఉన్నా రుచీ ఉండదు. అవే కాదు..ఆపిల్, బొప్పాయి, సపోటా ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని రకాల పండ్ల పరిస్థితీ అంతే. మగ్గకుండానే కాయలు ఎలా రంగు మారుతున్నాయనే అనుమానం అందరికీ వస్తుంది. ఇక్కడే ఉందండీ అసలు కిటుకు. ఇదంతా వ్యాపారుల మాయాజాలం.

కొందరు వ్యాపారులు ధనాశతో వివిధ రకాల పండ్లను కృత్రిమ పద్ధతుల్లో మగ్గబెడుతూ వాటికి రసాయనాలు జోడిస్తున్నారు. ఆ పండ్లను తిని తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. రసాయన పండ్ల విక్రయాలు నగరంలో, శివారు ప్రాంతాల్లో జోరుగా సాగుతున్నాయని పోలీసులు గుర్తించారు. మంగళవారం సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎస్‌వోటీ పోలీసులు దాడులు చేశారు. మామిడి కాయలను కల్షియం కార్బైడ్ రసాయనాలతో పండ్లుగా మారుస్తున్నట్లు గుర్తించారు. శక్తి రాజు అనే వ్యాపారి గోదాంలో 50 కిలోల కార్బైడ్, 960 కిలోల మామిడి పండ్లను సీజ్ చేశారు.

అత్యంత ప్రమాదకర కాల్షియం కార్బైడ్‌తోపాటు ఇథిలిన్, సల్ఫర్ తదితర రసాయనాలను ఈ పండ్లను మగ్గించేందుకు వినియోగిస్తున్నారు. దీంతో ఆ పండ్లలో ఉన్న పోషకాలు విషపూరితం అవుతున్నాయని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రత్యేకంగా అరటి పండ్లను మగ్గించేందుకు ఇథిలిన్ ద్రావణాన్ని నీళ్లలో కలిపి వాటిపై చల్లడం వల్ల అవి రసాయన ప్రక్రియతో కృత్రిమంగా మగ్గుతున్నాయి. అలాగే సపోటాపై కూడా ఈ ఇలాంటి విధానాన్నే అవలంభిస్తున్నాయి. బొప్పాయి మగ్గించేందుకు లిక్విడ్‌తో పాటు గ్యాస్‌ను వినియోగిస్తున్నారని సమాచారం. బత్తాయి పండ్లకు కూడా ఇథిలిన్ రసాయనాన్ని వాడుతున్నారు. ప్రత్యేకించి ఈ వేసవిలో అందుబాటులోకి వచ్చే మామిడి పండ్లలో కాల్షియం కార్బైడ్‌ను ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఆపిల్‌లో రంగు కోసం రసాయన సూదిమందు ఎక్కించే పరిస్థితి ఉంది. పుచ్చకాయల్లో ఎరుపు రంగు కోసం కూడా ఇదే విధానాన్ని అవలంభిస్తున్నారని అంటున్నారు.రసాయనాలతో పండించే పండ్ల విధానంపై రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం గతంలోనే తీవ్రంగా హెచ్చరించింది. ప్రమాదకర కాల్షియం కార్బైడ్‌ను అనేక దేశాలు, రాష్ట్రాలు నిషేధిస్తే నగరంలో ఇంకా వాటి ద్వారా కాయలను మగ్గబెడుతున్నారని, దీనిపై ఎందుకు దృష్టి పెట్టలేదంటూ నిలదీసింది. ఇలాంటి చర్యలను సహించకూడదని, వెంటనే తీసుకున్న చర్యలేమిటో తమకు తెలియజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం.. • రసాయన పండ్లు తినడం వల్ల వాంతులు, విరేచనాలు, కడుపులో వికారం ఏర్పడుతుంది •రక్తహీనత, రక్తపోటు వంటి సమస్యలూ తలెత్తుతాయి •కాళ్లలో సూదులు గుచ్చినట్లు, అరచేతి, అరకాళ్లలో చర్మంపై రుగ్మతలు ఏర్పడతాయి •తలనొప్పి, అలసట, నరాల సమస్యలు వస్తాయి •ఊపిరితిత్తులు, మూత్రాశయం వ్యాధులు సంక్రమిస్తాయి •మూత్రపిండాలు దెబ్బతినడమేగాక క్యాన్సర్, వచ్చే అవకాశం ఉంది •మానసిక సమస్యలు కూడా సంక్రమిస్తాయి •కనురెప్పల వాపు తదితర కంటి సమస్యలు తలెత్తుతాయి.

ఆ జాగ్రత్తలు తప్పదు.. • రసాయనాల పండ్లపై అవగాహన పెంచుకోవాలి •పండ్లపై రసాయనాలకు సంబంధించిన మచ్చలు,, పౌడర్ వంటివి ఇంకేమైన ఉన్నాయా అని పరిశీలించాలి •అవగాహన లేకుండా కొనుగోలు చేసిన పండ్లను తినే ముందు వేడినీటిలో కాసేపు ఉంచాలి •ప్రత్యేకించి మైనపు పూత ఆపిల్‌నుతినే ముందు పైతొక్కను పూర్తిగా తొలగించాలి.

మృతి చెందిన మానస (ఫైల్)

వాటర్ ట్యాంకర్ ఢీకొని ఒయు విద్యార్థి మృతి

నాచారం, మే 9 ప్రభాతవార్త: వాటర్ ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి ఓ విద్యార్థిని మృతికి కారణమ య్యాడు. స్కూటీపై వెళ్లుతున్న ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిని ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషాదకర సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్‌పెక్టర్ నం దీశ్వర్ రెడ్డి కథనం ప్రకారం. బోడుప్పల్ హేమానగర్‌కు చెందిన గోవింద్ కుమార్తె బల్గరి మానస(23) ఉస్మానియా యూని వర్సిటీలో ఎంఎస్సీ కంప్యూటర్ సైన్స్ రెండో సంవత్సరం చదువుతుంది. ఇదిలా ఉండగా ఆమె మంగళవారం ఉదయం కాలేజ్‌కు వెళ్లేందుకు తన స్కూటీపై ఇంటి నుంచి ఒ.యూకు బయలు దేరింది. నాచా రం శ్రీకృష్ణఫార్మసీ వద్దకు వెళ్లగానే వాటర్ ట్యాంకర్ డ్రైవర్ వేగంగా నిర్లక్ష్యంగా డీసీ ఎం ట్యాంకర్‌ను నడిపి ఎడమవైపు నుంచి ఆమె స్కూటీని ఢీకొట్టాడు. దీంతో మానస కిందపడిపోవడంతో తలపై టైరు వెళ్లింది దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిం ది. మృతు రాలి తండ్రి ఫిర్యాదుతో పోలీ సులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వైకుంఠధామాన్ని ప్రారంభించిన మంత్రి కెటిఆర్

వైకుంఠధామాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కెటిఆర్

బేగంపేట మే 9,ప్రభాతవార్త : బేగంపేట తో పాటు 20 బస్తీల ప్రజలు చివరి మజిలీలో సరైన వసతులు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారి ఇబ్బందులకు మంగళ వారం మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అద్భుతమైన వసతులతో ఉన్న పచ్చటి వైకుంఠధామాన్ని బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ధనియాలగుట్టలో ప్రారంభించారు. వారి ఇబ్బందులకు చెక్ పెట్టారు.దీంతో 20 బస్తీల ప్రజల ఇబ్బందులు తొలగిపోయిన ట్లైంది. వారంతా హర్షం వ్యక్తం చేసారు.తొమ్మిది కోట్ల రూపాయలతో నిర్మించిన మహాపరినిర్యానం (వైకుంఠధామం)ను రాష్ట్ర మున్సిపల్,పట్టణ అభివృద్ధి శాఖ,పరిశ్రమలు,ఐటీ మంత్రి కే టీఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు తలసాని,మల్లారెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,ముఠాగోపాల్,ఎమ్మెల్సీ నవీన్‌రావు, శంభీపూర్ రాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ బేగంపేట ధనియాలగుట్ట శ్మశాన వాటిక నిర్మాణానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎంతో కృషి చేసారని,ఎన్నో అడ్డంకులు వచ్చినా అధిగమించి అనుకున్నది సాధించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బేగంపేట కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, పొన్న బోయిన సురేష్‌యాదవ్,అల్లంతోట బాయి నరేష్,నాగ రఘునాథ్,పాండు,సి.సత్యనారాయణ, శ్రీనివాస్‌గౌడ్,శేఖర్ ముదిరాజ్, పద్మారెడ్డి,అఖిల్ అహ్మద్ అన్ని డివిజన్ల కార్పోరేటర్లు పాల్గొన్నారు.

త్వరలో హైదరాబాద్ నగర పోలీస్ స్టేషన్ల పునర్విభజన

నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్

పోలీస్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్

ధర్నాచౌక్, మే 9, ప్రభాతవార్త: త్వరలో హైదరాబాద్ నగర పోలీస్ స్టేషన్ల పునర్విభజన, పునర్నిర్మాణం చేపడుతున్నట్లు నగర పోలీస్ కమిషనర్ సీ.వీ.ఆనంద్ వెల్లడించారు. పోలీస్‌స్టేషన్‌ల బైఫరికేషన్‌లో భాగంగా మంగళవారం ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో సెంట్రల్‌జోన్ ఉన్నతాధికారులతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో నగర జనాభా బాగా పెరిగటం వల్ల నగరంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, వాటిని అధిగమించటానికి తెలంగాణ ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేసి, పోలీస్‌స్టేషన్‌లలో మార్పులు చేసేందుకు చర్యలు చేపట్టటం జరిగిందని తెలిపారు. నూతన పోలీసింగ్ విధానం ప్రకారం, జీవో నెంబర్ 32 ను అనుసరించి, ప్రతి జోన్‌లో, ప్రతి డివిజన్‌లో మార్పులు ఉంటాయని పేర్కొన్నారు. బిల్డింగ్‌లను గుర్తించి, పోలీస్ స్టేషన్‌లు ఎక్కడెక్కడ ఉండాలి అనేది నిర్ణయిస్తున్నామని, అందులో భాగంగా రెండు లా అండ్ ఆర్డర్ జోన్స్, 11 ఏసీపీ సబ్ డివిజన్స్, 13 కొత్త ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లు, కొత్త డిసిపీ, కొత్త ఏసీపీ ట్రాఫిక్‌తో పాటు కొత్త ఐటీ సెల్, టాస్క్ ఫోర్స్ కొత్త టీం, సైబర్‌క్రైం వంటి కొత్త విభాగాలతో హైదరాబాద్ పోలీస్ స్టేషన్‌ల కొత్త పునర్నిర్మాణం జరుగుతుందని వివరించారు. దీనికి సంబంధించి దాదాపు 1250 మంది సిబ్బంది అదనంగా కావల్సి వస్తుందని, త్వరలోనే ఆ సిబ్బంది నియామకం జరుగుతుందని, ఈ లోగా ఉన్న సిబ్బందినే సర్దుబాటు చేసి వారిపై ఎటువంటి పనిభారం వత్తిడి లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సెంట్రల్‌జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు, అడిషనల్ డీసీపీ రమణ, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గ్రేటర్‌లో అమ్మాయిలదే పైచేయి

ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకెండ్ ఇయర్ ఫలితాలు

ఫస్టియర్‌లో మేడ్చల్ ఫస్ట్.. రెండవ స్థానంలో రంగారెడ్డి

8వస్థానంతో సరిపెట్టుకున్న హైదరాబాద్ జిల్లా

సెకెండ్ ఇయర్‌లో ఫలితాల్లో మేడ్చల్‌కు మూడోస్థానం

రంగారెడ్డి 7, 15వ స్థానంలో హైదరాబాద్

హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త: ఇటర్మీడియట్ వార్షిక ఫలితాల్లో అమ్మా యిలు మరోసారి సత్తా చాటారు. పలుచోట్ల అబ్బాయిల కంటే మెరుగైన మార్కులు సాధించారు. అంతేకాకుండా ప్రైవేట్ కాలేజీల విద్యార్థులతో పోటీపడి ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యధిక స్కోరును సాధించారు. అయితే మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో పలుచోట్ల అమ్మాయిలు, మరికొన్ని చోట్ల అబ్బాయిలు ఉత్తీర్ణత పొందడం ఆసక్తికరంగా మారింది. అయితే మొత్తంగా చూస్తే అబ్బాయిలకంటే అమ్మాయిలదే పైచేయిగా ఉంది. అలాగే ఫస్టియర్‌లో నగర శివారులోని మేడ్చల్ జిల్లా 75 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిచింది. రంగారెడ్డి జిల్లా రెండోస్థానం దక్కించుకుంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ జిల్లా తొమ్మిదో స్థానానికి పరిమితమైంది. ఇదిలా ఉండగా సెకండియర్‌లో మేడ్చల్ జిల్లా మూడోస్థానం, రంగారెడ్డి జిల్లా ఏడోస్థానం, హైదరాబాద్ జిఆల్ల 15వ స్థానం దక్కించుకుంది.

జిల్లాల వారిగా ఫలితాలు.. మేడ్చల్ జిల్లాల్లో ఫస్టియర్ జనరల్ శిభాగంలో మొతనతం 62,553మంది పరీక్షలకు హాజరుకాగా ఇందులో 25,150 మంది అబ్బాయిలు, 22,324మంది అమ్మాయిలు ఉత్తీర్ణత సాధించారు. అలాగే రంగారెడ్డిలో మొత్తం 68,289మంది పరీక్షకు హాజరుకాగా ,25333 మంది అబ్బాయిలు,25,100 అమ్మాయిలు పాసయ్యారు. అలాగే హైదరాబాద్ జిల్లాలో 77,432 మంది పరీక్ష రాగా..20342మంది అబ్బాయిలు, 25,616 మంది అమ్మాయిలు ఉత్తీర్ణత సాధించారు. ఇదిలా ఉండగా.. సెకెండ్ ఇయర్ జనరల్ విభాగంలో మొత్తం 72,343 మంది పరీక్షలకు హాజరుకాగా 18,393 అబ్బాయిలు, 25,226 మంది అమ్మాయిలు పాసయ్యారు. మేడ్చల్‌లో 50,812 మంది పరీక్ష రాయగా ఇందులో అబ్బాయిలు 19,704మంది, అమ్మాయిలు 18,742మంది ఉత్తీర్ణత చెందారు. అలాగే రంగారెడ్డి జిల్లాలో 53,050 మంది హాజరుకాగా 19,047 మంది అబ్బాయిలు, 19864మంది అమ్మాయిలు పాసయ్యారు.

ఇళ్ల వద్దకే మెడికల్ కిట్లు పంపిణి

కోఠి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి

మెడికల్ కిట్లపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి

హైదరాబాద్, మే 9 ప్రభాతవార్త: పేదల ఆరోగ్య పరిరక్షణయే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నాన్ కమ్యూనికేబుల్ డిసీజ్ (ఎన్‌సీడీ) స్క్రీనింగ్‌కు శ్రీకారం చుట్టిందని కోఠిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.మనోజ్‌రెడ్డి తెలిపారు. మారిన జీవన విధానాలతో ప్రజలు అసాంక్రమిత, దీర్ఘకాలిక వ్యాధులైన రక్తపోటు (బిపి), మధుమేహం (షుగర్) వ్యాధుల బారిన పడుతున్నట్లు ఇటీవల నిర్వహించిన పలు ఆరోగ్య సర్వేల్లో తెలిందన్నారు. రోజురోజుకు రోగుల సంఖ్య పెరగడమేకాని తగ్గడం లేదని విచారం వ్యక్తం చేశారు. బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధిత మెడికల్ కిట్లను ఇళ్ళకే అశా కార్యకర్తలు అందజేస్తున్నారని తెలిపారు. మంగళవారం ఇసామియాబజార్‌లో ఆయన ఆశా వర్కర్లతో మెడికల్ కిట్లపై ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్ళి మందులు తెచ్చుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారు, దురాభారం, సమయాభావం ఇబ్బందులకు గురిచేసేది ప్రభుత్వం తాజాగా ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం వైద్య ఆరోగ్య శాఖాధికారుల పర్యవేక్షణలో అశా వర్కర్లు నేరుగా ఇళ్ళకు వెళ్ళి ప్రతినెల మెడికల్ కిట్లను ఇస్తున్నారని ఆయన చెప్పారు. బిపి, షుగర్ మాత్రలు నెలకు సరిపడ కోనాలంటే 750 రూపాయల వరకు ఖర్చు అవుతుందని ఇది పేదలకు ఆర్థిక భారంగా మారిందని, అంతేకాకుండా నిరక్షరాస్యులైన వ్యాధిగ్రస్తుల కోసం వైద్యాధికారులు ప్రత్యేకంగా బ్యాగులు కూడా తయారు చేశారని చెప్పారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఏ మందులు ఎప్పుడు వేసుకోవాలో సదరు బ్యాగుల్లో అరలను ఏర్పాటు చేయడం జరిగిందని, మూడు నెలల క్రితం తీసుకువచ్చిన ఈ విధానం బాధితులకు ఎంతో వెసులుబాటు కలిగిస్తున్నదని, ఈ అవకాశాన్ని రోగులు వినియోగించుకోవాలని మనోజ్‌రెడ్డి సూచించారు.

మళ్లీ అదే దోపిడీ

జరిమానాలు వేస్తున్నా కానరాని మార్పు

సంస్థ లోగోలు ముద్రించి విక్రయిస్తున్న మాల్స్

ఒక్కోబ్యాగ్‌కు రూ.5నుంచి 20 వరకు వసూళ్లు

ప్రశ్నించినవారిపై గొడవకు దిగుతున్న నిర్వాహకులు

ఫ్రీగా ఇవ్వకపోతే ఫిర్యాదు చేయాలంటున్న అధికారులు

హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త: షాపింగ్ మాల్స్, సూపర్ మార్కెట్‌లకు షాపింగ్ చేయడానికి వెళ్లినప్పుడు తీసుకోవడం పూర్తయ్యాక.. బిల్లు చెల్లించే సమయంలో క్యాష్ కౌంటర్‌లో ఉండే వ్యక్తి నుంచి మనకోమాట వినబడతుంది."క్యారీబ్యాగ్ కావాలా సర్" అని.. ఆసమయంలో మనం స్పందించి కావాలి అనగానే మనం తీసుకున్న సరుకులధరలకు మరోరేటు కలపబడుతుంది అదే క్యారీబ్యాగ్ ధర. ఆసమయంలో వేలరూపాలు పెట్టి సరుకులు కొన్నాం..క్యారీబ్యాగ్ గురించి మాట్లాడితే ఏమనుకుంటారోనని మనసులో అనుకుని వారు అడిగినంత చెల్లించి బిల్లు తీసుకుని వెళ్ళిపోతుంటాం. ఇది మాల్స్,సూపర్ మార్కెట్‌లలో నిత్యం జరిగే తంతు.కానీ ఇటీవల పలువురు వినియోగదారులు తమసంస్థల లోగోలు ముద్రించి ఉండటంతో ప్రశ్నించడంతోపాటు సంస్థలపై కేసులు వేస్తున్నారు. రెండేళ్ల క్రితం చత్తీస్‌ఘడ్‌లో దినేష్ ప్రసాద్ రతూరీ అనే వ్యక్తి షోరూం యాజమాన్యాన్ని నిలదీయడమే కాకుండా వినియోగదారుల ఫోరాన్ని సంప్రదించి 9వేలు పరిహారం కూడా పొందాడు. ఇటీవల ఉప్పల్‌కు చెందిన శ్రీకాంత్ అనేవ్యక్తికి ఊడా ఇలాంటి అనుభవమే ఎదురైంది. బేగంపేట్‌లోని షాపింగ్ చేసిన అతనికి బిల్లు కట్టే సమయంలో క్యారీబ్యాగ్‌తో కలిపి రూ.5ఎక్కువ బిల్లు వేసారు. మీషాప్‌లో కొన్న వస్తువులకు మీరే క్యారీ బ్యాగ్ ఇవ్వాలి కదా ని అతను అడిగితే అందుకు వారి దగ్గరనుంచి ఎలాంటి సమాధానం రాలేదు. ఈవిషయంపై అతను తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశాడు. వారిద్దరి వాదనలు విన్న రాష్ట్ర వినియోగదారుల సమాచార వివాద పరిష్కార కేంద్రం.. ఆషాప్‌కు రూ.7వేల జరిమానా విధించింది. షాప్ లోగోలు ముద్రించి ఉండే క్యారీ బ్యాగ్‌ను ఉచితంగా ఇవ్వాలని, లోగోలు లేని సంచినే ఖరీదు కట్టి అమ్మాలని తెలిపింది. అతని ఫిర్యాదుతో ఏషాప్ అయినా సరే తమ లోగో ఉన్నబ్యాగ్‌ను ఉచితంగా ఇవ్వాలని ఆదేశాలిచ్చింది. లేదంటే జరిమానా విధిస్తామని హెచ్చరించింది. ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే టోల్‌ఫ్రీనెం 180042500333కి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. అయితే గతకొద్దిరోజులుగా పలు షాపింగ్ మాల్స్ మళ్ళీ దోపిడీని మొదలుపెట్టాయి. కొన్నిరోజుల పాటు ఎలాంటి లోగోలు ముద్రించకుండా అమ్మకాలు సాగించిన వ్యాపారులు ఇటీవల మళ్ళీ తమ సంస్థలోగోలు ముద్రించి అమ్ముతున్నారు. ప్రశ్నించినవారిపై క్యారీబ్యాగ్ కావాలా వద్దా అంటూ గొడవకు దిగుతున్నారు. దీంతో చేసేదేమీ లేక డబ్బులిచ్చి క్యారీబ్యాగ్ కొనుగోలు చేస్తున్నారు.

హక్కులున్నాయి.. మోసపోవద్దు.. వినియోగదారుల హక్కులపై అవగాహన ఉంటే మోసపోయే అవకాశం ఉండదని పలువురు అభిప్రాయపడుతున్నారు. వినియోగదారుల ఫోరాన్ని వినియోగించుకొని తాము మోసపోకుండా జాగ్రత్త వహించాలని సూచిస్తున్నారు. మోసపోతున్నామని తెలిసినా పట్టించుకోకపోతే ఎప్పుడూ మోసపోవాల్సిందేనని అంటున్నారు.అమెరికాకు చెందిన రాల్ఫ్ నాడార్ కృషి ఫలితంగా 1962లో వినియోగదారులకు హక్కులు ఉన్నాయని నాడు అమెరికన్ కాంగ్రెస్‌లో ప్రకటించారు. ఐక్యరాజ్యసమితి ఆదేశాల మేరకు 1973 నుండి ఏటా మార్చి 15న వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటున్నాం. మన దేశంలో 1986లో వినియోగదారుల చట్టం అమల్లోకి వచ్చింది.ఈచట్టం రాకముందు వినియోగదారులు తాము కొనుగోలు చేసిన వస్తువు నకిలీదని తేలినా..తాము పొందిన సేవలు నాసీరకంగా ఉన్నాయని భావించినా ఏం చేపలేని పరిస్థితి.ఈక్రమంలో వచ్చిన చట్టం వినియోగదారుల హక్కులను పరిరక్షిస్తూ వస్తోంది.అయితే ఇంకా చాలా మందిలో చట్టంపై అవగాహన లేదు. వ్యాపారులు,ఉత్పత్తి సంస్థలు వి క్రయించే ప్రతి వస్తువు వినియోగదరుల చట్టపరిధిలోకి వస్తుంది.బ్యాంకింగ్ ఫైనాన్సింగ్,బీమా,రవాణా,ప్రాసెసింగ్, ఎలక్ట్రికల్,ఎనర్జీ, లాడ్జింగ్,గృహనిర్మాణం,వినోదంతోపాటు వైద్యసేవలు నర్సింగ్ హోమ్‌లు పలు రకాల సేవలు సైతం ఈచట్టం పరిధిలోకి వస్తాయి. వస్తువుల కొనుగోళ్లు సేవల్లో మోసపోయామని భావిస్తే సదరు వినియోగదారులు అన్ని ఆధారాలతో ఫోరంలో ఫిర్యాదు చేసి 90రోజుల్లో న్యాయం పొందొచ్చు.

ఫిర్యాదు ఇలా.. వస్తువు కొనగోలు చేసిన నాటి నుండి రెండేళ్లలోపు వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం..కింద కేసు నమోదు చేసుకోవచ్చు. ఫిర్యాదు స్వీకరించిన ఫోరం 21రోజుల్లోగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యాపార సంస్థకు నోటీసులు జారీచేస్తారు. 21రోజుల్లోపు ఆఫిర్యాదుకు విచారణకు అర్హత ఉందా లేదా నిర్ణయిస్తారు. ఫిర్యాదు చేసిన నాటి నుండి 90రోజుల్లోగా వినియోగదారుడికి సత్వర పరికష్కారం సెక్షన్ 27కింద నమోదు చేసి సదరు వినియోగదారుల ఫోరం కమీషన్‌కు చూపించాల్సి ఉంటుంది.

ఈ ఆధారాలు కచ్చితంగా ఉండాలి..

ఏ దుకాణం, సంస్థలో కొనుగోలు చేసిన బిల్లు,బిల్లులో కొనుగోలు చేసిన వస్తువు లాట్ నెంబర్,ఎంఆర్‌పీ,ఎక్స్‌పైర్ డేట్ ఇలా అన్ని వివరాలు ఉండాలి.బిల్లుపై సంబంధింత వ్యాపారి సంతకం సీలు ఉండేలా చూసుకోవాలి. కొనుగోలు చేసిన వస్తువుల నాణ్యత పరిమాణంలో మోసం జరిగిందని భావించినప్పుడు అన్ని ఆధారాలను జీరాక్స్ కాపీతో పాటు వినతిపపత్రం ద్వారా వినియోగ దారుల ఫోరంలో కేసు నమోదు చేసి న్యాయం పొందవచ్చు.

చెరువుల సుందరీకరణకు పడిన అడుగులు

చెరువును పరిశీలిస్తున్న అధికార బృందం

అల్వాల్, మే 9 ప్రభాతవవార్త: అల్వాల్ పరిధిలోని చెరువులు సుందరీకరణ పనులకు అడుగులు పడుతున్నాయి. మొదటి దశలలో కొత్త చెరువులోకి వస్తున్న మురికి నీటి మళ్ళింపుకు చర్యలు చేపట్టనున్నారు. కొంత మంది భూ యజమానులు నుంచి అభ్యంతరాలు ఉన్న నేపథ్యంలో వారితో జరిపిన సంప్రదింపులు సత్ఫలితాలు ఇస్తున్నాయి. మురికి నీటి మళ్ళింపుకు చేపట్టబోయే పనులు కోసం భూములు ఇవ్వడానికి నలుగురు ముందుకు వచ్చినట్లు ఎసిపి విజయ శ్రీ తెలిపారు. భూ యజమానులులో ఉన్న అనుమానాలు అపోహలను తొలగించడం జరిగిందన్నారు. మంగళవారం జిహెచ్ఎంసి, ఇరిగేషన్. రెవెన్యూ విభాగాలకు చెందిన అధికారులు కొత్త చెరువును పరిశీలించారు. మురికి నీటి కాలువ నిర్మాణానికి సంబంధించి నిర్దిష్టమైన ప్రణాళికను వారు రూపొందించడం జరిగింది. సుందరీకరణకు సంబంధించి గతంలో స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి అరవిందకుమార్ స్వయంగా చినరాయుని చెరువు, కొత్త చెరువులను పరిశీలించారు. చెరువులులో చేరుతున్న మురికి నీటిని అరికట్టడం రెండవ దశలో పూడిక తీత పనులు మూడవ దశలో సుందరీకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలోనే మొదటి దశకు చెందిన మురికి నీటి మళ్ళింపు పనులను చేపట్టేందుకు అధికారులు సమాయత్తం అయ్యారు. అన్ని సానుకూలంగా జరిగితే అతి తొందరలోనే చెరువులకు పూర్వ వైభవం రావడం ఖాయమనే చెప్పాలి. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ జిహెచ్ఎంసి రెవెన్యూ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

కన్నులపండువగా శ్రీనివాసుడి కల్యాణం

చిక్కడపల్లి, మే 9 ప్రభాతవార్త: వేదపండితులు మంత్ర

కాంగ్రెస్‌తో బిఆర్ఎస్ కుమ్మక్కైంది : రామకృష్ణ

కంటోన్మెంట్, మే 10 ప్రభాతవార్త: రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ పేరుతో 1000 కోట్ల రూపాయల విలువ చేసే 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక జీవోను విడుదల చేసి క్లేరెన్స్ ఇవ్వడంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటైయ్యాయని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామకృష్ణ తెలిపారు. బుధవారం కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న రూ. 1000 కోట్లు విలువ చేసే 10 ఎకరాల స్థలంలో రాజీవ్ గాంధీ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ పేరుతో కొనసాగుతున్న స్థలంలో భవన నిర్మాణాలు చేపట్టేందుకు గతంలో జరిగిన బోర్డు పాలక మండలి సమావేశంలో తిరస్కరించడం జరిగిందన్నారు. వాటిపై జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓలు కూడా ఎన్‌ఓసీ జారీ చేయలేదన్నారు. అయితే ఈ స్థలంలో భవన నిర్మాణాలు చేపట్టేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని జీవో విడుదల చేసి అందులో నిర్మాణాలు సాఫీగా కొనసాగించేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రీన్ సగ్నల్ ఇచ్చిందన్నారు. అందు వల్ల వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఈ రెండు పార్టీలు ఏకం అయ్యేందుకు స్పష్టమైన ఆధారం ఉందన్నారు.

రెండు కోట్లతో అంబర్‌పేటలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

విద్యుత్ శాఖాధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కాలేరు

హైదరాబాద్, మే 10 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజవర్గంలో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలనే లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగింది. ఈ మేరకు బుధవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఆశీస్సులతో నియోజకవర్గంలో అన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయని నేడు రెండు కోట్ల నిధులతో విద్యుత్ సంబంధిత సమస్యలను పరిష్కారం అవుతున్నాయని చెప్పారు. ఈ మేరకు నియోజకవర్గంలో చేపట్టవలసిన విద్యుత్ అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించడం జరిగిందని కొత్త విద్యుత్ లైన్‌లు వేయడం, పాత స్థంబాలను మార్చివేయడం, ట్రాన్స్‌ఫారాలు మార్చిడి తదితర పనులను చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖాధికారులు బ్రహ్మం, కమలాకర్, శీనయ్య, శ్రీనివాస్, ప్రసాద్, పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వర్సిటీలను కాపాడేందుకు ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటం

విక్కి మహేసరి

మట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి విక్కి మహేసరి

తార్నాక, మే 10 ప్రభాతవార్త: ప్రభుత్వ వర్సిటీలను కాపాడుకునేందుకు ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని, ఫీజుల పెంపునకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి విక్కి మహేసరి పేర్కొన్నారు. ఈ మేరకు ఓ.యూలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజేపీ విద్యారంగానికి కేవలం 3శాంతం కంటే ఎక్కువ నిధులను కేటాయించలేదని వర్సిటీల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. బీజేపీ విద్యను కాశాయికరణనే లక్ష్యంగా పనిచేస్తుందని ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా విధ్యార్థులు పోరాడాలని విజుప్తి చేశారు. ఈ నిర్ణయంపై దేశవ్యాప్తంగా అన్ని విశ్వవిధ్యాలయాలను ఏకం చేసి బిజేపీకి వ్యతిరేకంగా పోరాటాలను కొనసాగిస్తామన్నారు. ఒ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ విద్యార్థులను కలువడానికి కూడా సమయం ఇవ్వకుండా నియంతృత్వంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. ఇక్కడ ఎక్కడలేని విధంగా పీహెచ్‌డీ కోర్స్ ఫీజ్ రూ. 2000 నుంచి రూ.20వేలు చేశారని ఇది పేద విధ్యార్థులకు ఇబ్బందులు కల్గించేవిధంగా ఉందన్నారు. ఈ విషయంపై జంతర్ మంతర్ వద్ద నిరసన చేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఒ.యూ కార్యదర్శి నెల్లి సత్య, నాయకులు అశోక్ స్టాలిన్, మణికంఠ రెడ్డి, పుట్టలక్ష్మణ్, గ్యార నరేష్, రహమాన్, సాయి, భగత్, లెనిన్ తధితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసిలు అందజేసిన ఎమ్మెల్సీ

లబ్దిదారులకు ఎల్‌వోసిలు అందజేస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, మే 10 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీకి చెందిన ఎం.శంకర్, జగద్గిరిగుట్టకు చెందిన జి.శంకర్, గాజులరామారంకు చెందిన లక్ష్మి, ప్రగతినగర్‌కు చెందిన పల్లవి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. సరియైన చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక సమస్యలు తలెత్తడంతో ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆశ్రయించి తమ గోడును వెల్లబో సుకున్నారు. స్పందించిన ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వారి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎం.శంకర్‌కు రూ,1లక్ష50వేలు, జి.శంకర్‌కు రూ,2లక్షల 50వేలు, జి.లక్ష్మీకిరూ, 2లక్షల50వేలు, పల్లవికి రూ,2లక్షల 50వేలు మంజూరూ చేయించారు. బుధవారం శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్దిదారులకు ఎల్‌వోసి పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, లబ్దిదారుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఉర్సు ఉత్సవాల్లో ముస్లిం సోదరులతో ఎమ్మెల్యే కెపి వివేకానంద్.

నిజాంపేట్,మే10 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి జీతేపీర్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో బుధవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ ఆగం పాండు, కార్పొరేటర్లు విజయ లక్ష్మీ కో-ఆప్షన్ సభ్యుడు సలీం, ఎన్ఎంసీ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

అంబేద్కర్, పి.వి.రావుల అశయాల సాధన కోసం ఎస్సీలు రాజ్యాధికారంలోకి రావాలి

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య పిలుపు

పి.వి.రావు జయంతి సభలో మాట్లాడుతున్న జి.చెన్నయ్య

సైఫాబాద్, మే 10 ప్రభాతవార్త: ఎస్సీలు రాజ్యాధికారం సాధించినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య స్పష్టం చేశారు. రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్, మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పి.వి.రావు ఎస్సీలు రాజ్యాధికారంలోకి రావాలని ఎన్నో కలలు కన్నారని వారి కలలను నిజం చేసేందుకు ఎస్సీలంతా ఐక్యంగా రాజ్యాధికార సాధనే లక్ష్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బుధవారం సైఫాబాద్‌లోని స్ఫూర్తి భవన్‌లో జరిగిని పి.వి.రావు 74వ జయంతి సభలో ఆయన ప్రసంగించారు. పి.వి.రావు ఎస్సీలంతా ఐక్యంగా జీవించాలని, రాజ్యాధికారంలోకి రావాలని, అభివృద్ధి చెందాలని, ఇతర డిమాండ్ల సాధన కోసం ఎంతో కృషి చేశారని ఆయన చెప్పారు. పి.వి.రావు విద్యార్థి దశ నుంచి ఆనేక ఉద్యమాలలో పాల్గొన్నారని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాలపై ఎనలేని పోరాటాలు చేశారని, ఆయన జీవితమంతా పోరాటాలకే సరిపోయిందని, చివరికి ప్రాణాలను అర్పించారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పి.వి.రావు అశయాల సాధన కోసం ఎస్సీ, ఎస్టీలు కృషి చేయాలని, రాజ్యాధికారంలో ఎస్సీ,ఎస్టీలకు వాటా కల్పించాలని, ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు, హత్యలను అడుకునేందుకు ఉద్యమించాలని చెన్నయ్య పిలుపునిచ్చారు. అంబేద్కర్, పి.వి.రావుల అశయాల సాధన కోసం మాల మహానాడు ఉద్యమాలు చేపడుతుందని స్పష్టం చేశారు. అంతకు ముందు ఆయన అంబేద్కర్, పి.వి.రావు చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సభలో మాల మహానాడు రాష్ట్ర, నగర నాయకులు పాల్గొన్నారు

గాజులరామారం డివిజన్‌లో ఎమ్మెల్యే ప్రగతి యాత్ర

కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

జీడిమెట్ల, మే10 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని ఆర్‌కే లే అవుట్, మిథిలా కాల నీలలో బుధవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రగతి యాత్రలో భాగంగా పాదయాత్ర చేసి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌కే అవుట్ పరిధిలో రూ.1.85కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు, సుమారు రూ.2కోట్లతో మంచినీటి పైపులైన్ పనులు, రూ.1.95 కోట్లతో జరుగుతున్న పార్కు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. అదే విధంగా రూ.89లక్షలతో సీసీ రోడ్డును పూర్తి చేసినందుకు స్థానికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మిథిలానగర్ కాలనీలో రూ.2కోట్లతో సీసీ రోడ్డు, రూ.1కోటితో భూగర్భ డ్రైనేజీ పనులు, రూ.10లక్షలతో వీధి దీపాలు, రూ.1.20కోట్లతో 5 పార్కుల అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యేను కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఈ రూపాదేవి, డీజీఎం అప్పలనాయుడు, ఏఈ కళ్యాణ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

పాతబస్తీ పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత..

చార్మినార్ జోన్‌లో 67, బహదూర్‌పుర జోన్‌లో 65, బండ్లగూడ జోన్‌లో 63 శాతం మంది విద్యార్థుల ఉత్తీర్ణత

చార్మినార్, మే 10 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలోని చార్మినాన్ జోన్ పరిధిలో 67 శాతం,బహదూర్‌పుర జోన్ పరిధిలో 65 శాతం,బండ్లగూడ జోన్ పరిధిలో 63 శాతం మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు.బండ్లగూడ జోన్ పరిధిలోని 13 ప్రభుత్వ హైస్కూల్‌కు చెందిన 531 మంది విద్యార్థులు పదివ తరగతి పరీక్షలు రాయగా వారిలో 333 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.198 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని బహదూర్‌పుర జోన్ ఉప విద్యాశాఖాధికారి మహ్మద్ ము క్రం తెలిపారు.ఎక్కువ శాతం మంది విద్యార్థులు గణితం,తెలుగు సబ్జెక్టులలో ఫెయిల్ అయ్యారని ఆయన తెలియజేశారు.బహదూర్‌పుర జోన్ పరిధిలో 26 ప్రభుత్వ హైస్కూళ్లకు చెందిన 705 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా వారిలో 461 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అవ్వగా 244 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. చార్మినార్ జోన్ పరిధిలోని 16 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 435 మంది విద్యార్థులు పదివ తరగతి పరీక్షలు రాయగా 290 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అవ్వగా 145 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారని చార్మినార్ జోన్ ఉప విద్యాశాఖాధికారి నెహ్రూ బాబు వెల్లడించారు.చార్మినార్ జోన్ పరిధిలో ఎకు 8వ శాతం గణంతంలో ఫెయిల్ అయ్యారని ఆయన తెలిపారు.కాగా చార్మినార్ జోన్ పరిధిలోని తెలంగాణ మైనార్టీ హైస్కూళ్లకు చెందిన 650 మంది విద్యార్థులకు గాను 576 మంది విద్యార్థులు,(89 శాతం) ఎయిడెడ్ పాఠశాలలో 51 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 31 మంది (61 శాతం) విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని నెహ్రూ బాబు తెలియజేశారు. కాగా పాతబస్తీ సుల్తాన్‌షాహి ప్రభుత్వ హైస్కూల్‌కు చెందిన డి.మేఘనకు పదివ తరగతి పరీక్షలో 9.5 పాయింట్లు వచ్చాయని ఆయన తెలిపారు.

ఏడేళ్ల చిన్నారి ప్రపంచ రికార్డు కైవసం

వేంకటేశ్వరస్వామి 108గోవిందనామాలపై కూచిపూడి నృత్యంతో 7ప్రపంచ రికార్డులు సాధించిన చిన్నారి కియారరెడ్డి

నాంపల్లి, మే 10 ప్రభాతవార్త : ప్రముఖ సాంస్కృతిక సంస్థ అవని నృత్యాలయం ఐఎస్‌కె.విజేంద్ర, ఎ.ధన లక్ష్మిల ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో నృత్యాలయానికి చెందిన 7ఏళ్ల చిన్నారి నర్తకి కియారరెడ్డి 7కిలోల బరువు గల 7కుండలతో 77 డియాస్‌ను తలపై పెట్టుకొని 7 నిముషాలపాటు శ్రీవేంకటేశ్వరస్వామి 108 గోవింద నామాలపై సోలో కూచిపూడి నృత్యాన్ని అత్యంత వైభవం నేత్రపర్వంగా ప్రదర్శించి ప్రముఖ 7 ప్రపంచ రికార్డులు భారత్ వరల్డ్ రికార్డ్, వరల్డ్ రికార్డ్స్, లిడ్రన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్స్, టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్స్, ఇండియన్ ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్, తెలుగు వరల్డ్ రికార్డ్స్, ఎక్సలెన్సీ వరల్డ్ రికార్డ్స్‌లను కైవసం చేసుకొని విచ్చేసిన అశేష కళాప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులను అబ్బురపరచి ఎంతగానో అలరించి మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎమ్మెలే కె.పి.వివేకానంద, భారత్ వరల్డ్ రికార్డ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్ కోఆర్డినేటర్ లయన్ కె.వి.రమణా రావులు, ప్రత్యేక అతిథులు నేషనల్, ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ శారద, ఎం.గోపాల్‌రెడ్డి, రవీందర్‌యాదవ్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు ఎం.కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షుడు దుండిగల్ మున్సిపాలిటీ ఎం.సంజీవరెడ్డి, నాట్యగురువు డా. కె.శ్రీకాంత్‌గౌడ్, అడ్డ సతీష్, ఆర్.వి.సుబ్బు, కె.విజయపాల్‌రెడ్డి తదితరులతో కలిసి చిన్నారి నర్తకి కియారరెడ్డిని ఆమె తల్లిదండ్రులు కుటుంబసభ్యుల మధ్య ఘనంగా సత్కరించి 7 ప్రపంచ రికార్డులను ప్రదానం చేసి ఎంతగానో అభినందించి శుభాశీస్సులు, శుభాకాంక్షలు అందజేసి ముమ్ముందు మరిన్ని రికార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

పార్కింగ్ సమస్య పరిష్కరించనందుకు నిరసన

చిక్కడపల్లి, మే 10 ప్రభాతవార్త: ఆర్టీసిక్రాస్‌రోడ్స్ నుంచి అశోక్‌నగర్ వరకు స్టీల్‌బ్రిడ్జ్ నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలో డివైడర్ల కింద పార్కింగ్ సమస్యను పరిష్కరించనందుకు నిరసనగా గురువారం వ్యాపారసంస్థలన్నీ బంద్ పాటించాలని నిర్ణయించినట్లు జవహర్‌నగర్ ఫెడరేషన్ ప్రతినిధి సింగారపు రమేశ్ పిలుపునిచ్చారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్‌లకు పలుమార్లు సమస్యపై విన్నవించినా కూడా ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉన్నదని, తమ సమస్య మాత్రం పరిష్కారం కాలేదని, ఇప్పటికే తమ వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, వ్యాపారస్తులను పట్టించుకునేనాధుడే లేకుండా పోయారని అన్నారు. తాము చేపట్టే నిరసన కార్యక్రమం ద్వారానైనా ప్రభుత్వంలో, ప్రజాప్రతినిధుల్లో కదలిక వచ్చి తమ సమస్య పరిష్కారమవుతుందని భావిస్తున్నామని అన్నారు.

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం

ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రజలకు భరోసా : ఎమ్మెల్యే మాధవరం

మూసాపేట, మే 10, ప్రభాతవార్త : ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు ఎంతో భరోసా నిస్తున్నాయని కూకట్‌పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. బుదవారం కూకట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో 173మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర అవిర్భావం నుంచి సంక్షేమ పథకాల అమలుపై ముఖ్యమంత్రి కెసిఆర్ తనదైన శైలిలో చెరగని ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారని అన్నారు. పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎప్పటికప్పుడు, ఏయేటికాయేడు వినూత్న, విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుడుతూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. సంబడ వర్గాల సంక్షేమానికి కొత్త బాటలు వేయడమే కాకుండా దేశానికి కొత్తదారిని చూపుతున్నారని అన్నారు.

బాలికలు నిరంతరం కష్టపడి చదవాలి : పర్వతాలు

అశ్రిత్ హోంకు చెందిన బాలికలు

చార్మినార్, మే 10 ప్రభాతవార్త : బాలికలు నిరంతరం కష్టపడి చదివితే తప్పకుండ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అశ్రిత రెయిన్‌బో కమ్యూనిటీ కేర్‌కో ఆర్డినేటర్ వి.పర్వతాలు అన్నారు.ఇంటర్మీడియట్,పదివ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించిన అశ్రిత్ హోం రెయిన్‌బోకు చెందిన బాలికలను ఆయన బుధవారం అభినంధించారు. ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ బాల్యంలోనే తల్లిదండ్రులు దూరమైన పావనీ అనే విద్యార్థినికి ఇంటర్మీడియట్ లో 926 మార్కులు వచ్చాయని,అశ్రిత్ హోంకు చెందిన బీద పిల్లలైన 9 మంది బాలికలు ద్వితీయ, నలుగురు బాలికలు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్‌లో, నలుగురు బాలికలు పదివ తరగతిలో ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు.బాలి కలు మరింత కష్టపడి చదవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అశ్రిత హోం సిబ్బంది శేఖర్, సాత్విక, నాగమణి,రామస్వామిలు పాల్గొన్నారు.

హన్సరాజ్‌ను కలిసిన శ్రీధర్

హన్సరాజ్‌కు పుష్పగుచ్ఛాలతో సత్కరిస్తున్న శ్రీధర్

సైఫాబాద్, మే 10 ప్రభాతవార్త: ఖేలో తెలంగాణ-జీతో భాగ్యనగర్ కార్యక్రమంలో భాగంగా నగరానికి విచ్చేసిన జాతీయ ఓబిసి కమిషన్ ఛైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిర్‌ని బుధవారం ఓబిసి మోర్చా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీధర్ ఛైర్మన్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్, ఇతర బిజెపి నాయకులు కూడా ఉన్నారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు కోసం అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం

అల్వాల్, మే 10 ప్రభాతవార్త: తెలంగాణా ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు కోసం బుధవారం ఓల్డ్ అల్వాల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఉద్యమకారులు ఫోరం ప్రధాన కార్యదర్శి పటోళ్ళ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ప్రత్యేక రాష్ట్ర సాధనలో సుమారు 1200 మంది ఆత్మబలిదానాలు చేశారన్నారు. ఉద్యమం కోసం భార్య బిడ్డలను వదిలి ఆర్థికంగా నష్ట పోయారని సురేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటును చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, సంఘ మేశ్వర్, కాశీనాథ్, సుదర్శన్ పాల్గొన్నారు.

దుర్గానగర్‌లో పేలిన సిలిండర్

ధ్వంసమైన భవనం గోడలు

మైలార్‌దేవ్‌పల్లి,మే 10 ప్రభాతవార్త : ఇంట్లో వంట చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు గా గ్యాస్ సిలిండర్ పేలిగిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది.ఈ సంఘటనలో సిలిండర్ పేలిన శబ్దానికి భవనం గోడలు పగిలి పోయాయి. ఎటువంటి ప్రాణనష్టం జరగ లేదు.మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం.. దుర్గానగర్‌లో రవీందర్‌సింగ్‌కు చెందిన మూడు అంతస్థుల భవనం ఉంది. కాగా బిహార్‌కు చెందిన రవిరాజ్ కుమార్,అశ్మిత కుమారి దంపతుల కుటుంబ సభ్యులు రవీందర్‌సింగ్‌కు చెందిన భవనంలోని రెండవ అంతస్థులో ఉన్నారు.బుధవారం ఉదయం హెచ్‌పి సిలిండర్ ఇంటికి వచ్చిన వెంటనే అశ్మిత కుమారి స్టౌవ్ వెలిగించి అన్నం వండుతున్నది.కాగా ఒక్కసారి సిలిండర్ నుంచి పెద్ద ఎత్తున మంటలు వచ్చాయి. మంటలతో పాటు సిలిండర్ పేలడంతో భవనానికి చెందిన గోడలు పూర్తిగా ధ్వంస మయ్యాయి. పెద్ద శబ్దం రావటంతో ఇంట్లో ఉన్న వారంతా బయటకు పరుగులు తీశారు.ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఈ కేసును మైలార్‌దేవ్ పల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా శివరామంజనేయ దేవాలయ విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం

కబీర్‌నగర్‌లో శ్రీశ్రీశ్రీ శివరామాంజనేయ దేవాలయ విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేకంలో పాల్గొన్న వేదపండితులు

యూసుఫ్‌గూడ, మే 10, ప్రభాతవార్త : మోతీనగర్ ప్రాంతంలోని కబీర్‌నగర్ మోతీనగర్ ఎక్స్‌టెక్షన్‌లో పునర్మించిన శ్రీశ్రీశ్రీ శివరామంజనేయ దేవాలయ విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం మొదటి రోజు బుధవారం అంగరంగ వైభవంగా పూజలు ప్రారంభమయ్యాయి. ఈనెల 14వతేది ఆదివారం వరకు ఈ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేదుకు ఆలయ కమిటి సభ్యులు భక్తులకు అన్ని ఏర్పాట్లను చేశారు. తిరుపతి తిరుమల దేవస్థానం నుండి నాలుగు వేదాలయ పండితులు పాల్గొన్నారు. ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్మణ వేదం, అదేవిధంగా మహారాష్ట్ర కర్ణాటక, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేష్, తెలంగాణ రాష్ట్రాలనుంచి 21మంది వేదపండితులు పాల్గొంటున్నారు. అమ్మవారికి శ్రీచక్రార్చనతో పాటు ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి నుండి హేమాద్రి శర్మ, ఏకదాటిగా 9గంటల పాటు పూజలు నిర్వహించారు. మొదటిరోజు జలాదివాసం, 108నది జలాలతో దేవతలకు అభిషేకం చేయడం జరిగింది. అగ్నిమదనంతో అగ్నిని వెలిగించడం జరిగింది. గణపతి పూజ, పుణ్యాహవచనం, యాగశాల ప్రవేశం, వాస్తుపూజ, యోగిని, క్షేత్ర పాలక, నవగ్రహ, సర్వతోభద్రమండల దేవాతా ఆవాహన, గణపతి హోమం, వాస్తు హోమం, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

గండిపేట మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన ఉత్తీర్ణత శాతం

వందశాతం ఫలితాలు సాధించిన సోషల్ వెల్ఫేర్ పాఠశాల

నార్సింగి, మే 10 ప్రభాతవార్త : ఈ విద్యా సంవత్సరం గండిపేట మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల ఉత్తీర్ణత శాతం పెరిగింది. నార్సింగిలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న 71.మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా 71.మంది ఉత్తీర్ణత పొంది 100.శాతం పాస్ అయ్యారు. వీరిలో ఒకరు 10/10 మార్కులు సాధించారు. అలాగే కిస్మత్‌పూర్‌లోని కస్తూర్బాగాంధీ విధ్యాలయకు చెందిన 45.మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 43.మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 98.శాతం పాస్ అయ్యారు. నార్సింగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 120.మంది పరీక్షలు రాయగా 93.మంది పాస్ అయ్యి 78.శాతం ఉత్తీర్ణత శాతంను పొందారు. మణికొండ జిల్లా పరిషత్ పాఠశాల నుంచి 182.మంది పరీక్షలు రాయగా 141.మంది పాస్ అయ్యి, 77.శాతం ఉత్తీర్ణత శాతంను సాధించారు. వట

డ్రైనేజీ సమస్యపై అధికారులతో మాట్లాడుతున్న లావణ్య

మారుతినగర్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

హైదరాబాద్, మే 9 ప్రభాతవార్త: గోల్నాక డివిజన్‌లోని మారుతినగర్‌లో మంగళవారం కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ పాదయాత్ర చేపట్టారు. పాదయాత్ర లో స్థానిక ప్రజలతో మమైకమై వారు ఎదుర్కోంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. క్లీన్ అండ్ గ్రీన్, వీధిలైట్లు, కలుషిత నీరు, డ్రైనేజీ తదితర సమస్యలను స్థానికులు ఆమెకు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యల ను పరిష్కరించాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు అశోక్, మనోహర్, అంబికా, విజయ్, నరసింహగౌడ్, మల్లికా ర్జున్, వెంకటయ్య, బస్తీవాసులు యాదగిరి, అశోక్, జిలాని, బిఆర్ఎస్ నాయకులు రాజు, అరవింద్, పాల్గొన్నారు.

సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తా

అధికారులతో చర్చిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, మే 9 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్ మంగళవారం డివిజన్‌లోని పలు బస్తీలలో వివిధ శాఖల అధికారులతో కలిసి విస్తృతంగా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వివిధ సమస్యలు రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, మ్యాన్‌హోల్స్ తదితర వాటిని ఆమె దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రజా సమస్యలను అధికారులు నోట్ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మహాలక్ష్మీరామన్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారించాలని అధికారులను కోరారు. డివిజన్‌లో వార్డు కార్యాలయం లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, మెల్కోటి పార్కు వద్దగల ఖాళీ స్థలంలో వార్డు కార్యాలయం ఏర్పాటుకు అధికారులు పూర్తిగా సహకరించాలని కోరారు. వార్డు కార్యాలయంపై ఈ మేరకు కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డికి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు.

సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించిన కార్పొరేటర్

సంజీవరెడ్డి నగర్, మే 9, ప్రభాతవార్త : సనత్‌నగర్ వెల్ఫేర్ సెంటర్ ఎంసిహెచ్ గ్రౌండ్‌లో క్రికెట్ కోచ్ రాజా నేతృత్వంలో మంగళవారం సమ్మర్ క్యాంప్‌ను స్థానిక కార్పొరేటర్ కొలన్ లక్ష్మీబాలిరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. జి వివేక అండర్ 19 జి ప్రేమ్ అండర్ 14లో తెలంగాణ స్టేట్‌లో ఆడటం విశేషం. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాలిరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ లీడర్స్ షఫీ, ఇమ్రోజ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహా పూజా కార్యక్రమంలో పాల్గొన్న మన్నె క్రిషాంక్

బేగంపేట మే 9, ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని వార్డు 3 అన్నానగర్ లోని శ్రీశ్రీ పంచముఖ హనుమాన్ ఆలయంలో నిర్వహించిన మహాపూజా కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె క్రిశాంక్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాములు తలారి అనీల్, కృష్ణ, రవి, శ్రీను, సత్యం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలన్నింటిని పూర్తి చేస్తున్నాము : ప్రకాశ్‌గౌడ్

రూ.3.కోట్ల 10.లక్షల పనులకు భూమిపూజ

నార్సింగి, మే 9 ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలన్నింటిని పూర్తి చేస్తున్నామని రాజేంద్రనగర్ శాసన సభ్యులు టీ.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని 2,5,6,7,9,15,18,22 వార్డులలో రూ.3. కోట్ల 10.లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజి పనులకు మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాజధాని నగరానికి ఢీటుగా బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా రాజీ పడడం లేదని, పుర ప్రముఖుల సూచనలు, సలహాలు తీసుకొం టూ ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. కార్పోరేటర్లు నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ వీలైనంత త్వరగా పరిష్కరిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజి, వీధి దీపాలు, మంచినీటి పైప్‌లైన్లు, పార్కులు, స్మశాన వాటికలు, ఓపెన్ జిమ్‌లు వంటి అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నా మన్నారు. ప్రజల మధ్యనే ఉంటూ వారి ఇబ్బందులను దూరం చేసే వారికే ప్రజలు ఎన్నికల సమయంలో పట్టం కడుతారని తెలిపారు.

బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

ప్రజాసేవ చేసే భాగ్యం అందిరికీ రాదని, ప్రజలిచ్చిన అధికారంతో ప్రజలకు సేవ చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి, సహకార సంఘం ఛైర్మన్ రాందాస్, బీఆర్ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, కార్పోరేటర్లు టి.చంద్రశే ఖర్, పద్మావతి, సంతోషి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పద్మావతి, నిఖిల, శ్రీలత, ప్రశాంత్ నాయక్, సాగర్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యులు మలాకిరత్నం, జగదీష్, సీనియర్ నాయకులు గోపాల్, ఖాజా, రజాక్, శ్రీశైలంగౌడ్, సుమన్‌గౌడ్, విష్ణువర్ధన్, రాజు, మల్లేష్ యాదవ్, అంతారం నరేష్, వెంకటేష్, సంపత్, నదీం తదితరులు పాల్గొన్నారు.

పాత పోలీస్ కమిషనర్ భవనం మరమ్మతుల పనులు ప్రారంభం

చార్మినార్, మే 9 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ పురానీహవేలీ లో ఉన్న పాత పోలీస్ కమిషనర్ కార్యాలయం భవనం మరమ్మ తుల పనులను మంగళవారం నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్ ప్రారంభించారు. పురానీహవేలిలోని పాత పోలీస్ కమిషనర్ కార్యాలయం భవనాన్ని పరిశీలించిన అనంతరం ఆయన పాత పోలీస్ కమిషనర్ భవనం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన భవనానికి చెందిన ఫోటో ప్రదర్శనను తిలకించారు. 1920 నుంచి 2002 వరకు నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం పురానీహవేలిలోని భవనంలో కొనసాగింది. 2002లో నగర పోలీస్ కార్యాలయాన్ని పురానీహవేలీ నుంచి నగరంలోని బషీర్‌బాగ్‌కు తరలించారు. కొంత కాలం క్రితం వరకు పురానీహవేలిలోని పాత పోలీస్ కమిషనర్ భవనంలో దక్షిణ మండలం డిసిపి కార్యాలయం ఉండేది. కాగా ప్రస్తుతం జరుగుతున్న పాత పోలీస్ కమిషనర్ కార్యాలయం భవనం మరమ్మతుల పనులు ఆరు నెలలో పూర్తి కానున్నాయని దక్షిణ మండలం డిసిపి సాయి చైతన్య తెలిపారు. కరక్కాయ, రాగమ్, సున్నం, గుడ్లు, జనప నార, సున్నంతో పాటు వివిధ రకాల వస్తువులను ఆడించి తయారైన ముద్ద తో భవనానికి మరమ్మతులు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నగర

కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్,పోలీస్ ఉన్నతాధికారులు

అడిషనల్ సిపి క్రైమ్స్, సిట్ ఎ.ఆర్.శ్రీనివాస్, ఎసిఇ అర్బన్ గ్రూప్ గ్రీన్‌కో డైరెక్టర్ అనిల్ కుమార్, దక్కన్ టెర్రెన్ ఎండి మీర్ బర్కత్ అలీ, దక్షిణ మండలం డిసిపి పి.సాయి చైతన్య, అడిషనల్ డిసిపి ఆనంద్, మీర్‌చౌక్ ఎసిపి దామోదర్‌రెడ్డి, చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్, ఫలక్‌నుమా ఏసిపి షేక్ జహంగీర్, చార్మినార్ ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్‌రావు, చార్మినార్ ఇన్‌స్పెక్టర్ గురునాయుడు, కాలాఫత్తర్ సిఐ బుచ్చయ్య, హుస్సేనీఆలం సిఐ నరేష్ కుమార్, మొగల్‌పుర సిఐ శివ కుమార్, ఫలక్‌నుమా సిఐ రాఘవేంద్రరావు, బహదూర్‌పుర సిఐ సుధాకర్, పోలీస్ స్టేషన్లకు చెందిన సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా..

బేగంబజార్, మే9ప్రభాతవార్త: ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేం దుకుగాను కృషి చేస్తానని బేగంబజార్ డివిజన్ బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ పూజావ్యాస్(బిలాల్) అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఫీల్‌ఖానా, అశోక్‌మార్కెట్, బేగంబజార్ తదితర ప్రాంతాలల్లో డివిజన్ ఇన్‌చార్జ్ పూజావ్యాస్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఫీల్‌ఖానాలో మూత్రశాలను కూల్చివేశారని, స్థానిక వ్యాపారులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈవిషయాన్ని మహానగర పాలక సంస్థ కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు ఉపయోగపడే విధంగా తిరిగి మూత్రశాలను నిర్మించే విధంగా చూస్తానన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రధాన వ్యాపార వాణిజ్య కేంద్రం కావడంతో నగరంతోపాటు వివిధ జిల్లాలనుంచి వచ్చే కొనుగొలు దారులకు, స్థానిక వ్యాపారులకు సులబ్‌కాంప్లెక్స్ ఎంతో అవసరమన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సునీల్ సాహు, కిషోర్‌సింగ్ రాజ్‌పురోహిత్, ప్రదీప్‌రాజ్, కె.శంకర్, రాజయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఫీల్‌ఖానలో మూత్రశాలను ఎందుకు కూల్చివేశారని అడిగి తెలుసు కుంటున్న బేగంబజార్ బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ పూజావ్యాస్‌బిలాల్

మహిళలు సమాజాభివృద్ధి కోసం పాటుపడాలి : చైర్మన్ అశోక్

కంటోన్మెంట్, మే 9 ప్రభాతవార్త: మహిళలు విద్యాపరంగా అభివృద్ధి చెంది సమాజాభివృద్ధి కోసం పాటుపడాలని కస్తూర్బాగాంధీ మహిళా కళాశాల చైర్మన్ జి.ఆర్.అశోక్, ప్రముఖ గాయని, పూర్వ విద్యార్థిని రమ్య బెహరా, బలగం చిత్రం నటి రూపా లక్ష్మి, ప్రముఖ మహిళా జర్నలిస్టు అంజలిలు పిలుపునిచ్చారు. మం గళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని కస్తూర్బా గాంధీ మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో నిర్వహించిన నవరంగ్ 2కె 23 వేడుకల ప్రారంభోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. మహిళలు విదా వ్యపరంగా అభివృద్ధి చెందిననాడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి మహ్మద్ ఫహిముద్దీన్, సంయుక్త కార్యదర్శి సురేశ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సునీత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రాజశ్రీలు పాల్గొని ప్రసంగించారు. నవరంగల్ 2023 కో-ఆర్డినేటర్లు వరలక్ష్మి, ఎన్‌సిసి.ఇన్‌ఛార్జి మేజర్ జయఽసుధలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రూప్ సింగింగ్, రాపింగ్, డార్మెటిక్స్, తెలుగు అంత్యాక్షరి వంటి పెస్ట్ వంటి కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్రంలోని 80 డిగ్రీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మారేడ్‌పల్లి కస్తూర్బాగాంధీ మహిళా కళాశాలలో నవరంగ్ 2కె 23 వేడుకల్లో ప్రసంగిస్తున్న గాయని రమ్య బెహరా, బలగం నటి రూపా లక్ష్మి, కళాశాల చైర్మన్ అశోక్

ప్రమాదవశాత్తు చెరువులో పడి మేస్త్రీ మృతి

మైలార్‌దేవ్‌పల్లి, మే 9 ప్రభాతవార్త : చెరువులో మేస్త్రీ పడి మృతి చెందిన సంఘటన మంగళవారం రాజేంద్రగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సబ్ ఇన్‌స్పెక్టర్ మౌనిక కథనం ప్రకారం.. బంజారాహిల్స్‌కు చెందిన వెంకటేష్ (33) వృత్తి రీత్యా మేస్త్రీ పని చేస్తు కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పది సంవత్సరాలు క్రితం వెంకటేష్‌కు వివాహం జరిగింది. వెంకటేష్‌కు భార్యతో పాటు 8 సంవత్సరాలు కూతురు, 15 నెలలు వయస్సుగల కుమార్తె కలరు. రాజేంద్రనగర్ హనుమాన్‌నగర్‌లో నివాసం ఉండే తన బావ మరిది పెళ్లి చూపులు కోసం ఆదివారం సాయంత్రం బంజారాహిల్స్ నుంచి హనుమాన్ నగరానికి వెంకటేష్ వచ్చాడు. కాగా సోమవారం ఉదయం వెంకటేష్ వరుసకు సోదరుడైన సుదర్శనతో కలిసి పత్తికొండ చెరువు వద్దకు వెళ్లారు. సుదర్శన్ ఫోన్ మాట్లాడుతుండగా తాగిన మైకంలో ఉన్న మేస్త్రీ వెంకటేష్ పత్తికొండ చెరువులోకి దిగి మునిగి పోయాడు. వెంటనే వెంకటేష్‌ను చెరువు నుంచి బయటకు తీసి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వెంకటేష్ మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని పోలీసులు వెంకటేష్ కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ బెంగాలీ సమితి ఆధ్వర్యంలో రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి ఉత్సవాలు

విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న తెలంగాణ బెంగాలీ సమితి ప్రతినిధులు

చార్మినార్, మే 9 ప్రభాతవార్త : పాతబస్తీ ఘాన్సీ బజార్‌లో మంగళవారం తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ ఆధ్వర్యంలో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. దీపాంకర్ పాల్‌తో పాటు సమితి ప్రతినిధులు కలిసి విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్‌పాల్ మాట్లాడుతూ విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ విశ్వమానతా వికాసానికి కృషి చేసిన బహుముఖి ప్రజ్ఞాశాలి అని తెలిపారు. తెలంగాణ బెంగాలీ సమితి ప్రతినిధులు దేబ్‌జీత్, బబ్లూ, సోమ, సనత్, అబూ, ఆకాశ్, పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు భారత రత్న అవార్డు ప్రకటించాలి : ముప్పిడి గోపాల్

కంటోన్మెంట్, మే 9 ప్రభాతవార్త: టిడిపి వ్యవస్థాపకులు, తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్య మంత్రి దివంగత నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్)కు భారత రత్న అవార్డును ప్రకటించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు ముప్పిడి గోపాల్, ఎన్టీఆర్ కుమారుడు నందమూరి బాలకృష్ణకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఈ అంశాన్ని అయన దృఎష్టికి తెచ్చారు. దివంగత ఎన్టీఆర్ శతజయంతి వేడుకలలోపు ఎన్టీఆర్‌కు భారత రత్న అవార్డు ప్రకటించాలన్నారు. తెలుగుదేశం పార్టీతోనే తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ చైతన్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కాసాని కుమారుడు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపులో పాల్గొన్న నాయకులు

గన్‌ఫౌండ్రి డివిజన్ పరిధిలోని అబిడ్స్‌లోని తెలంగాణ చాంబర్ ఆఫ్ కెమ్రిస్ట్ డ్రగిస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపులో నాంపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్, గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్‌లు పాల్గొని ఉచిత వైద్యశిబిరాన్ని సందర్శించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, వైద్యులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు తెల్లరేషన్ కార్డులు అందజేయాలి: రంగ రవీందర్ గుప్త

కంటోన్మెంట్, మే 9 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న నిరుపేదలకు తెల్లరేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ 7వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నేత, తెలంగాణ ఉద్యమ కారుడు రంగ రవిందర్ గుప్త మంగళ వారం సికింద్రాబాద్ 8వ సర్కిల్ సివిల్ సప్లబ్ అధికారి జ్యోతికి వినతిపత్రం అందజేశారు. అదే విధంగా గతంలో జారీ చేసిన తెల్లరేషన్ కార్డులలో దొర్లిన తప్పులను సరి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు దయాకర్ రావ్, వినోద్, డోమినిక్ పాల్గొన్నారు.

చిక్కడపల్లి పోలీసుస్టేషన్ నూతన భవనం పరిశీలన

చిక్కడపల్లి, మే 9 ప్రభాతవార్త: చిక్కడపల్లి పోలీసూస్టేషన్ నూతన భవనాన్ని నగర పోలీసు కమిషనర్ సివి.ఆనంద్ మంగళవారం సందర్శించారు. వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఉన్న కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో నూతన వసతి సదుపాయాలతో రూపుదిద్దుకుంటున్న పోలీసుస్టేషన్ నూతన భవనాన్ని సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు సందర్శించారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
నిట్ నెం & తేది: 03/DB/EE/ఆల్వాల్ సర్కిల్/GHMC/2023-24, తేది: 09.05.2023
పని పేరు: DCM యొక్క ఏర్పాటు ట్రాక్టర్ యొక్క ఏర్పాటు, అంచనా మొత్తం (రూ.లక్షలలో): 107.40, ప్రారంభ తేదీ, సమయం: 11.05.2023 సా.04.00 గం., బిడ్ స్వీకరణకు చివరి తేది: 19.05.2023 సా.4.30 గం., EE పేరు, చిరునామా: EE, ఆల్వాల్ సర్కిల్-27, GHMC. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆల్వాల్ సర్కిల్-27, GHMC
DIPR.No.1435-PP/CL/Advt/1/2023-24, తేది: 09.05.2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.08/SE/KPZ/GHMC/2023-24, తేది: 09.05.2023, పని పేరు: జంక్షన్ అభివృద్ధి యొక్క మిగిలిన పని, సెంట్రల్ మీడియన్, అంచనా మొత్తం: ECV (రూ.లక్షలలో) 423.00, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: 10.05.2023 మ.12.00 గం., 15.05.2023 మ.12.00 గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నెం: SE, KPZ, GHMC, 9989930363. పైన పేర్కొన్న బిట్ నం. పని పేరు: పార్కులు, కాంపౌండ్ గోడ అభివృద్ధి మరియు వర్షాలపుడు అత్యవసర డీమ్‌ల ఏర్పాటు, అంచనా మొత్తం: 811.60, బిడ్ స్వీకరణ తేదీలు: ప్రారంభ తేదీ: 11.05.2023 మ.02.00 గం. చివరి తేదీ: 18.05.2023 మ.02.00 గం. పైన పేర్కొన్న అధికారి వివరాలు.
సం/- సూపరింటెండింగ్ ఇంజినీర్, కూకట్‌పల్లి జోన్, GHMC
DIPR.No.1450-PP/CL/Advt/1/2023-24, తేది: 09.05.2023

The Nukala Ramachandra Reddy Puram Govt. Class-IV Employees, Drivers & Other Low Paid Employees Co-op. Housing Society Ltd. (Regd.No.T.A.B.137)
Site-1, Borabanda, Hyderabad-500114, Cell: 9346971305
ప్రకటన
ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, NRR పురం గవర్నమెంట్ క్లాస్-IV, డ్రైవర్ ఇతర తక్కువ చేతనాల ఉద్యోగులు గృహ నిర్మాణ సంఘము లిమిటెడ్ (రిజిస్టర్డ్ నెంబర్ TAB 137) వారికి కేటాయించిన, ఇండ్లు అమ్ముకున్న వారికి మరియు చనిపోయిన వారికి నోటీసులు ఇచ్చి వారి పేర్లను ప్రవేశ రిజిస్టర్ నుండి సభ్యత్వము తీసివేయబడినవారు సొసైటీ కార్యాలయమునకు వచ్చి మీ యొక్క షేర్ క్యాపిటల్ సొమ్మును (మూలధనం) ప్రకటన తేదీ నుండి 15 రోజులలోపు తీసుకొనగలరని మనవి.
కార్యాలయ పనివేళలు: 7.00 pm నుండి 9.00 pm
తేది: 08.05.2023 సం/- ప్రెసిడెంట్

నిరుద్యోగులంతా ఓపెన్ కేటగిరిలోనే ఉద్యోగం సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలి
రాష్ట్ర అదనపు డీజీపీ మహేష్‌భగవత్

చిక్కడపల్లి, మే 9 ప్రభాతవార్త: పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులంతా ఓపెన్ కేటగిరిలోనే ఉద్యోగం సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని రాష్ట్ర అదనపు పోలీసు డైరెక్టర్ జనరల్(సీఐడి) మహేష్‌భగవత్ అన్నారు. కీట్స్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు నాలుగు నెలలపాటు ప్రతినితనయం రాత్రివేళ భోజన వసతి సదుపాయాలను కల్పించే కార్యక్రమాన్ని నిర్వాహక సంస్థ చైర్మన్ డివి.గిరిధర్, మేనేజింగ్ ట్రస్టీ వైఎస్.సుబ్రహ్మణ్యం, నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్నరా మ్మార్తితో కలిసి ప్రారంభించారు. యువతీయ వకులు రిజర్వేషన్‌లు ఉన్నాయనే ధైర్యంతో కాకుండా ఓపెన్ కేటగిరి లోనే కృషి చేసి ఉద్యోగం సాధించాలన్నారు. ఉద్యోగ పరీక్షల సమయం లో కాకుండా సాధారణం గా కష్టపడి చదివితేనే సాధ్యమవుతున్నారు. తీరిన సమయాన్ని వృధా చేయవద్దని, ప్రతి నిత్యం 10 గంటలు చదువుకోవడా నికి, 8 గంటలు రెస్ట్, 6 గంటలు వ్యక్తిగత అంశాల కోసం కేటాయించాల న్నారు. ఈ రోజు ఉన్నత స్థా నంలో ఉన్న చాలా మం ది నాడు కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించిన వారేనని అన్నారు.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MOHAMMED ALI R/o. H.No.19-2-137/B/40, Ramnasth pura, Bahadur pura, Hyd, Changed My Name As MOHD NAWAB KHAN S/o. AHMED KHAN.

★ I, MOHAMMEDDI BEGUM R/o.H.No.19-2-137/B/40, Ramnasth pura, Bahadurpura, Hyd, Changed My Name As SHAHNAZ BEGUM W/o. MOHD NAWAB KHAN.

(Ro.No.061640)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, AT:: MALKAJGIRI
O.S. No. 144 OF 2023
Between:
Sri. R. Devaiah and another ... Plaintiffs
AND
1. Venkata Rao
2. All Concerned ...Defendants
NOTICE
TO WHOMSOEVER IT MAY CONCERN
Take notice that the Plaintiffs filed the above suit for Declaration of Legal Heirs before the Hon'ble Prl. Senior Civil Judge, Malkajgiri vide O.S. No. 144/2023 declaring that they are the exclusive legal heirs of Smt. R. Indira (died on 12.06.2008) in respect of suit schedule property mentioned below. Hence, who ever have any objections over this suit are requested to appear in person or through Advocate on 12.06.2023 at 10.30 A.M. before the above said Hon'ble Court, failing which the matter will be decided exparte accordingly.
SCHEDULE OF PROPERTY
All that the House Bearing No. 1-2-232/P35 (PTIN No. 1050114904), constructed on Plot No. 35 (Southern Part), admeasuring 150 Sq. Yards equivalent to 125.42 Sq. Meters out of 250 Sq. Yards in Survey Nos. 148, 156, 157 and 158, situated at Nageshwar Colony, Kothapet, Uppal Revenue Mandal, Medchal-Malkajgiri District, Telangana State and bounded by: North : Plot No. 35 Northern Part, South : Plot No. 36. East : Plot No. 34 Part. West : 25 ' wide road.
(BY ORDER OF THE COURT)
A. SANJAY
ADVOCATE
H. No. 2-4-215, Road No. 9A, Snehapuri Colony, Nagole, Hyderabad -500102.
Cell: 99660 88568

IN THE HONOURABLE COURT OF THE II SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S No. 1594 OF 2018
Between:
ICICI Bank LIMITED ...Plaintiff
AND
Kolakoti Ajay Kumar ...Defendant
To
Kolakoti Ajay Kumar
S/o K Deva Kumar, Age Major, Occ: Private Employee
H No 8-2-268/A/1/8, Sriniketan Colony, Road 3 near TV 9 office Hyderabad-34 ....Defendant
Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to 01-06-2023 at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.
//BY ORDER OF THE COURT//
B. PRAVEEN KUMAR
Advocate

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL - II, AT: TRIVENI COMPLEX, 1st FLOOR, ABIDS, HYDERABAD
OA NO 892 OF 2022.
Between:
UNION BANK OF INDIA (BOWENPALLY BRANCH) ...APPLICANTS
AND
M/S TIRUMALA ENTERPRISES ....DEFENDANTS
To,
1. M/S TIRUMALA ENTERPRISES
Prop : Smt. Sanku Soniya Vaishnavi, Door No: 1233, Sight Wonder Fun Park, Adjacent to Sanjeevaiah Park, Opp: Sanjeevaiah Railway Station, Necklace Road, HYDERABAD 500 004.
2. SMT. SANKU SONIYA VAISHNAVI
Prop: M/sTirumala Enterprises, W/of Shri Vishnu Charan, aged 46yrs Door No: 1233, Sight Wonder Fun Park Adjacent to Sanjeevaiah Park Opp: Sanjeevaiah Railway Station, Necklace

మాసబ్ చెరువులో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని అఖిలపక్ష నాయకుల డిమాండ్

అధికారులు అడ్డుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతాం

మాసాబ్‌చెరువును కబ్జాకోరలనుండి రక్షించాలని మున్సిపాలిటీ పరిధిలో ర్యాలీ, మరో చిత్రంలో చెరువువద్ద దీక్షలు నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు

తుర్కయంజాల్, మే 9 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి మాసబ్ చెరువులో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే అడ్డుకోవాలని మంగళవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేసారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో గతంలో ఈ సమస్యపై మున్సిపల్ కౌన్సిల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ రామావత్ కళ్యాణ్‌నాయక్ ఎమ్మెల్యే వారితో మాట్లాడడం జరిగిందని ఈ విషయంపై ఎమ్మెల్యే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూ అధికారులతో మాట్లాడి మట్టిని తీయించారన్నారు. మాసాబ్ చెరువు కబ్జాదారులు కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకుని మళ్లీ అక్రమ పనులు చేస్తుండడంతో చెరువును కాపాడీ రీ సర్వే చేసి హద్దులు గుర్తించాలని ఏప్రిల్ బపర్ జోన్‌లో నిర్మాణాలు చేపట్టకూడదని హెచ్చరిస్తూ మాసబ్ చెరువు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అఖిలపక్షం నిర్వహించిన ర్యాలీ మహా ధర్నాలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాసబ్ చెరువులో రియల్టర్లు అక్రమంగా మట్టిని నింపి చెరువును పూడ్చి నిర్మాణాలు చేపడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు స్పందించని యెడల పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేస్తామని కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్, టిపిసిసి సబ్యులు కాకుమాను సునీల్, ఇబ్రహీంపట్నం బిజెపి పార్టీ ఇన్చార్జి కొత్త అశోక్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కళ్యాణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోశికే ఐలయ్య, టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షుడు రావుల వీరేశం, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మా మంగమ్మశివకుమార్, బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సి మోర్చా అధ్యక్షులు రమేష్, వైస్ చైర్ పర్సన్ హరిత ధనరాజ్‌గౌడ్,, బీఎస్పీ పార్టీ అధ్యక్షులు బాబు,సిపిఎం మండల నాయకులు నరసింహ, సిపిఎం నాయకులు కిషన్, నర్సింహా, కరుణాకర్, పురుషోత్తం కుంట గోపాల్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, రొక్కం చంద్రశేఖర్ రెడ్డి, తుల్లా నరసింహ గౌడ్, అరుణ్ కుమార్, నక్క శేఖర్ గౌడ్, అజయ్ గౌడ్, హనుమంతు గౌడ్, సైదులు,తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలో ప్రభంజనం సృష్టించిన దిల్‌సుక్‌నగర్ సిద్ధార్థ విద్యార్థులు

మలక్‌పేట, మే 9 ప్రభాతవార్త : ఇంటర్ ఫలితాలో దిల్‌సుక్‌నగర్ సిద్ధార్థ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని సిద్ధార్థ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ జి.నాగయ్య, ప్రిన్సిపల్ గోవర్ధిని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో వి.స్వామి 977 మార్కులు, జ్ఞానేశ్వర్ 965 మార్కులు, ఎంఇసి విభాగంలో రమ్య 972మార్కులు, బిపిసివిభాగాలలో వర్షిత 950 మార్కులు సాధించారని వివరించారు. అదేవిధంగా ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి విభాగంలో ఎ.బిందు 459 మార్కులు, సిఇసిలో కె. ప్రగతి 482 మార్కులు సాధించారని వివరించారు. అత్యుత్తమ అధ్యాపక బృందంతో అధునాతన పద్ధతిలో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తున్నామని పేర్కొన్నారు. కార్పొరేటర్ కళాశాలలకు ధీటూ తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు కాంచన, త్రివేణి, కవిత, సల్మాసుల్తాన, డైరెక్టర్లు ఎస్.వంశీకృష్ణ, డి.మోహన్‌రావు, బి.రామిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

త్రినేత్రాంజనేయ స్వామి అలయంలో ప్రత్యేక పూజలు : ముద్దగౌని లక్ష్మీప్రసన్న

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ముద్దగౌని లక్ష్మీప్రసన్న తదితరులు

వనస్థలిపురం, మే 9 ప్రభాతవార్త : సాహెబ్ నగర్ త్రినేత్రాంజనేయ స్వామి వారి జాతర సందర్భంగా సోమవారం త్రినేత్రాంజనేయ స్వామి వారి అలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథోత్సవం ఊరేగింపు వేడుకలను బిఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న రామ్మోహన్‌గౌడ్, తీగుల స్వరూప పద్మారావుగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఒ.ప్రవీణ్, శంకర్ మహారాజ్, తరుణ్ మహరాజ్, మాజీ కౌన్సిలర్ అంజన్‌కుమార్, ఉమేష్‌గౌడ్, ముద్దగౌని చంద్రకాంత్‌గౌడ్, నక్క శ్రవణ్‌యదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అమరుల మరణానికి కారణం కాంగ్రెస్ పార్టీ : బిఆర్ఎస్ నాయకులు

శ్రీకాంత్‌చారి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ నేతలు

మన్సూరాబాద్, మే 9 ప్రభాతవార్త : సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ సంఘర్షణ సభ పేరుతో శ్రీకాంత్‌చారి విగ్రహానికి నివాళులర్పించి అపవిత్రం చేశారని నిరసిస్తూ బిఆర్ఎస్ నేతలు మంగళవారం ఎల్‌బినగర్‌లోని శ్రీకాంత్‌చారి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఆయాచీతం శ్రీధర్, బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవిప్రసాద్, గొర్రెల, మేకల పెంపకం అభివృద్ధి సంస్థ చైర్మన్ గువ్వల బాలరాజు, పుడ్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్‌లు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత్‌చారి తో పాటు ఇతర అమరుల మరణానికి కారణమైన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కేవలం అధికార దాహంతోనే అమరులకు నివాళులర్పించడం సిగ్గుచేటని విమర్శించారు. వారు శ్రీకాంత్‌చారి విగ్రహానికి నివాళులర్పించి అపవిత్రం చేశారని, అమరుల కుటుంబాలకు అండగా ఉన్నది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వమేనని వారు స్పష్టం చేశారు. అనంతరం వారు అమరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ మాజీ చైర్మన్ రాంనర్సింహాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

తుర్కయంజాల్, మే 9 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నదని తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ రామావత్ కళ్యాణ్‌నాయక్ అన్నారు. కమ్మగూడ సుందరయ్యనగర్ కాలనీ 23వ వార్డు పరిధిలో కళ్యాణ్‌నాయక్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించి కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా అందత్వ రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం కంటి వెలుగు పథకం చేపట్టింద న్నారు. కంటి పరీక్షలు చేసి దృష్టిలోపం ఉన్నవారికి కళ్లద్దాలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యులు సలహాలు, సూచనలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, కృష్ణారెడ్డి, రణమ్మ, యాదమ్మ, విజయ, సిహెచ్ఓ వెంకట్‌రెడ్డి, సూపర్‌వైజర్ నరసింహ, డాక్టర్ వంశీధర్, డీఈవో రఘు, ఆశ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలను అదుపులో ఉంచడానికి ప్రత్యేక చర్యలు : రాచకొండ సిపి చౌహాన్

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ సి.పి డిఎస్ చౌహాన్

నేరేడ్‌మెట్, మే 9 ప్రభాతవార్త : రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను అదుపులో ఉంచడానికి ప్రత్యేక చర్యలతో పాటు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామని రాచకొండ పోలీస్ కమీషనర్ డి.ఎస్ చౌహాన్ తెలిపారు. మంగళవారం నేరేడ్‌మెట్ వాయుపురిలోని రాచకొండ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో డీసిపి స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరుగుతున్న నేరాలను అరికట్టడానికి ప్రజల సహకారం కూడా అవసరమన్నారు. అంతేకాకుండా ప్రజలు ధైర్యంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. నేరస్థులను పట్టుకోవడానికి సాంకేతిక పరిజ్ఞానం, సిసి టీవి, ఇతరా త్ర అధారాలను సేకరించడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో పాత నేరస్థుల కదలికలపై నిఘా వేసి, తిరిగి వారు నేరాలకు పాల్పడకుండా పలు చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం కమీషనరేట్ పరిధిలో నేరాలు శాతం తగ్గిపోయిందన్నారు. నేర దర్యాప్తులో సివిల్, ట్రాఫిక్, ఇతర విభాగాల సిబ్బంది సాంకేతిక విభాగాల సమన్వయంతో పనిచేయాలన్నారు. కమీషనరేట్ పరిధిలో వాహనాలకు నెంబర్ లేకుండా తిరుగుతున్న వారిపై కొరఢా ఝుళిపించాలని అన్నారు. పోలీస్టేషన్ల పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన వారికి రివార్డులు అందిస్తామన్నారు. అంతేకాకుండా కమీషనరేట్ పరిధిలో నూతన పోలిస్టేషన్లను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమీషనర్ సత్యనారాయణ, మల్కాజిగిరి డీసిపి జానకి, యాదాద్రి డీసిపి రాజేష్ చంద్ర, ఎల్బీనగర్ డీసిపి సాయిశ్రీ, ఎస్వోటీ డిసిపి గిరిధర్, మురళీధర్, డీసిపి క్రైమ్స్ మధుకర్ స్వామి, డీసిపి రోడ్ సేఫ్టీ శ్రీబాల, డీసిపి అడ్మిన్ ఇందిర, నర్మద, షమీర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ప్రారంభించిన చింతల అరుణ

ఎల్.బి.నగర్, మే 9 ప్రభాతవార్త : నాగోల్ డివిజన్ పరిధిలోని జైపురికాలనీ మహిళా భవన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్‌యాదవ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధార్‌కేంద్రంలో 0-5సంవత్సరాల చిన్నారులకు బర్త్‌సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జైపూర్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్యామల యాదగిరివంశరాజ్, వైస్‌ప్రెసిడెంట్ పగిడిమర్రి శంకర్, ఆర్గనైజర్ వేణుగోపాల్, అంగన్వాడి ఉపాధ్యాయులు మేఘమాల, అమరమ్మ, యాదమ్మ, మహిళా సబ్యులు, అధికారులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌తోనే దేశ సంక్షేమం : డబ్బికార్

కుషాయిగూడ, మే 9 ప్రభాతవార్త : బిఆర్ఎస్ అధినేత, సిఎం కేసిఆర్ ద్వారానే దేశ అబ్యున్నతి జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ కాప్రా మల్లాపూర్ డివిజన్ బీసీ సెల్ ప్రచార కార్యదర్శి డబ్బికార్ శ్రీనివాస్ పేర్కొన్నారు. కాప్రా సర్కిల్‌పరిధిలోని మల్లాపూర్‌డివిజన్‌లో పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి ప్రచారం చేస్తున్న సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ ఆయన చిత్తశుద్ధిని అభినందించారు. ఉద్యమ కారులకు పార్టీ అబ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేసే వారికి పార్టీ అధిష్టానం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందనీ రాష్ట్ర మంత్రి మహమ్మద్ పేర్కొన్నారు.

ఇంటర్ ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన దిల్‌సుక్‌నగర్ నారాయణ

విద్యార్థులను అభినందిస్తున్న రాధాకృష్ణ, రాజు తదితరులు

మలక్‌పేట, మే 9 ప్రభాతవార్త : తెలంగాణ ఇంటర్ ఫలితాలలో నారాయణ దిల్‌సుక్‌నగర్ డే డివిజన్ కళాశాల విద్యార్థులు అత్యధిక ఫలితాలు, అత్యధిక మార్కులను సాధించి తమ సత్తాను చాటుకున్నారు. నారాయణ దిల్‌సుక్‌నగర్ డే డివిజన్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కోర్ డీన్ రాధాకృష్ణ, డిజిఎం రాజు, డీన్ అమరేందర్‌లు అత్యధిక మార్కలు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఎంపిసిలో 470 మార్కులకు గాను మణిదీపిక అనే విద్యార్థి 468 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ మార్కులు సాధించిందని తెలిపారు. అదే విధంగా 19 మంది విద్యార్తులు 467 మార్కులు, 55 మంది విద్యార్థులు 466 మార్కులు, '96 మంది విద్యార్థులు 465 మార్కులు సాధించారని తెలిపారు. అదే విధంగా దిల్‌సుక్‌నగర్ డే డివిజన్ నారాయణ కళాశాలకు చెందిన 537 మంది విద్యార్థులు 460 మార్కులకు పైబడి సాధించడం గొప్ప విషయమన్నారు. బైపిసిలో సాలేహా ఫాతిమా విద్యార్థి 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించిందని, 8 మంది విద్యార్థులు 430 పై బడి మార్కులు సాధించారని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం గోవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు శేషుకుమారి, డివిజన్ ప్రిన్సిపల్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్

హయత్‌నగర్, మే 9 ప్రభాతవార్త: నియోజకవర్గంలోని అన్ని కాలనీలలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని హైకోర్టుకాలనీ, రాఘవేంద్రకాలనీ, హయత్‌నగర్ పాత గ్రామం, హెచ్‌పీ గ్యాస్ గోదాం తదితర ప్రాంతాలలో 93 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ఆయన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యల తీవ్రతను బట్టి నిధులను కేటాయిస్తూ అభివృద్ధి పనులను పూర్తిచేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను చేపడుతున్నామని వివరించారు. ధీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తూ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కార్పొరేటర్ కళ్లెంనవజీవన్‌రెడ్డి మాట్లాడుతూ... ఎస్ఎన్‌డీపీ నాలాపనులతో పాటు అసంపూర్తి డ్రైనేజీ పనులను వర్షాకాలం ఆరంభంలోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి, నాయకులు గుడాల మల్లేష్, భాస్కర్‌సాగర్, రాకేష్‌కుమార్, నగేష్ పాల్గొన్నారు.

కొత్తపేట మారుతినగర్‌లో నేటి నుంచి శ్రీ హనుమజ్జయంతి ఉత్సవాలు

ఎల్.బి.నగర్, మే 9 ప్రభాతవార్త : కొత్తపేట మారుతినగర్‌లోని శ్రీప్రసన్నాంజనేయస్వామి, శ్రీరాజరాజేశ్వరి, శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి వారి దేవాలయంలో ఈనెల 10వ తేదీ బుధవారం నుంచి 15వ తేదీ వరకు ఆరు రోజులపాటు శ్రీ హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాటు చేస్తున్నట్లు దేవాలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఉత్సవా లలో భాగంగా 10వతేదీన శ్రీప్రసన్నాం జనేయస్వామి వారికి లక్ష తులసీదల పూజ, 11వతేదీ విశేష దధ్యాభిషేకము, భక్తిపూర్వక సాంస్కృతిక కార్యక్రమాలు, 12న స్వామివారికి లక్ష మల్లెపూలతో అర్చన, సాంస్కృతిక కార్యక్రమాలు, 13న విశేషాభిషేకము, సామూ హిక సహస్ర సింధూరార్చన, సాంస్కృ తిక కార్యక్రమాలు, 14వ తేదీన శ్రీ హనుమజ్జయంతి సందర్భంగా పంచ సూక్తములతో పంచామృతాభిషేకము, శతసహస్ర నాగవల్లి పత్ర పూజ, సహస్ర పలార్చన, శ్రీహనుమత్ రథోత్సవము తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. 15వ తేదీన అష్టోత్తర పూజ అనంతరం మధ్యాహ్నం అన్న ప్రసాదం అందజేయడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని దేవాలయ కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

అమెరికాలో ఐశ్వర్య మరణం విచారకరం : రాష్ట్ర విద్యాశాఖమంత్రి సబితాఇంద్రారెడ్డి

ఎల్.బి.నగర్, మే 9 ప్రభాతవార్త : అమెరికాలో దుండగులు జరిపిన కాల్పులలో మృతి చెందిన తాటికొండ ఐశ్వర్యారెడ్డి మరణం విచారకరమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. సరూర్‌నగర్ డివిజన్ హుడా కాలనీలోని ఐశ్వర్యరెడ్డి నివాసానికి మంగళవారం మంత్రి వెళ్లి ఆమె తల్లిదండ్రులు రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయమూర్తి నర్సిరెడ్డి, అరుణాలను కలిసి కుటుంబ సబ్యులను ఓదార్చి సంతాపాన్ని ప్రకటించారు. మంత్రితో పాటు మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

భట్టికి కాంగ్రెస్ నేతల ఘన స్వాగతం

గద్దర్‌తో కలిసి ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

సరూర్‌నగర్, మే 9 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో పీపుల్స్ మార్చ్ పేరిట పాదయాత్ర నిర్వహిస్తున్న సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కకు మహేశ్వరం నియోజకవర్గంలో ఘనస్వాగతం లభించింది. ప్రియాంకగాంధీ సభ ముగిసిన తర్వాత నియోజవర్గంలోని జిల్లెలగూడకు చేరుకున్న ఆయన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చల్లా బాల్‌రెడ్డి నివాసంలో బస చేశారు. మంగళవారం రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన భట్టి పాదయాత్ర మీర్‌పేట్ కార్పొరేషన్ గుండా సాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రవేశించిన పాదయాత్రకు మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో అదేవిధంగా టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో భట్టికి ఘనస్వాగతం పలికారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలకు మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్లనుండి నాయకులు, కార్యకర్తలు, హాజరయ్యారు.

రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు : ఉప్పల

ఎల్.బి.నగర్, మే 9 ప్రభాతవార్త : కొత్తపేట గణేష్‌నగర్‌కాలనీలోని శ్రీబంగారు గవ్వల రేణుక ఎల్లమ్మ దేవాలయం 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నామని దేవాలయం వ్యవస్థాపకులు కట్ట వెంకటేశంస్వామి ముదిరాజ్ తెలిపారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో అమ్మవారి ధ్వజస్తంభ ప్రతిష్టాపన, గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, శివలింగం, మహాలక్ష్మి, నందీశ్వరుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ద్వారా దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జల్‌పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షర్ఫుద్దీన్

సరూర్‌నగర్, మే 9 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షునిగా మహ్మద్ షర్ఫుద్దీన్ నియమిస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి నియామకపు ఉత్తర్వులు జారీ చేసి మంగళవారం అందజేశారు. ఈ మేరకు మంత్రి నివాసానికి మున్సిపాలిటీకి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి తరలివెళ్ళి ఉత్తర్వులు అందుకొని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఖైసర్‌బామ్, సూరెడ్డి కృష్ణారెడ్డి, యూసుఫ్ పటేల్, ఇక్బాల్ బిన్ ఖలీఫా, యాంజాల జనార్ధన్, అబ్దుల్ రవూఫ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయించిన మంత్రికి కృతజ్ఞతలు

సరూర్‌నగర్, మే 9 ప్రభాతవార్త: బాలాపూర్ గ్రామంలోని అతి పురాతనమైన సంతాన వేణుగోపాలస్వామి ఆలయాభివృద్ధికి ప్రభుత్వం తరపున రూ.కోటి నిధులను మంజూరు చేయించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఆలయ చైర్మన్ కొలన్ కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయన మంత్రికి ఆలయ కమిటీ, గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. వేణుగోపాలస్వామి ఆలయం సబితా ఇంద్రారెడ్డి చొరవతో మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు చేపట్టాలి : బద్దం

ఎల్.బి.నగర్, మే 9 ప్రభాతవార్త : గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై టౌన్‌ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. డివిజన్లో పలు అక్రమ కట్టడాలపై జిహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ చీఫ్ కమిషనర్ దేవేందర్‌రెడ్డికి కార్పొరేటర్ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లోని పలు అక్రమ కట్టడాలు, పార్క్‌కబ్జాలు, సరూర్‌నగర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారుల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. దిల్‌సుక్‌నగర్ నుండి సరూర్‌నగర్ రహదారికి సమీపంలోని 2ఎకరాల ఖాళీస్థలం సర్వే నెం.273లో ఉన్న పోరంబోకు భూమిఅని పట్టా భూమి కాదని అన్నారు. ఈ భూమి విషయమై ఉన్నత స్థాయి అధికారులు విచారణ చేపట్టి స్థలాన్ని కాలనీకి ఉపయోగపడే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. డివిజన్‌లో పలు కాలనీలలో ఎలాంటి నిబంధనలను పాటించకుండా అనధికార నిర్మాణాలు జరుగుతున్నాయని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. కోణార్క్ థియేటర్, రెడ్డి బ్రదర్స్ లేన్, శ్రీ కోదండ రాంనగర్ కాలనీ సమీపంలోని మున్సిపల్ రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేయడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. అధికారులు వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

సంక్షేమ ఫలాలు ఇంటింటికి చేరాలి : డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్



లబ్దిదారులకు చెక్కులను అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

జూబ్లీహిల్స్, మే 9 ప్రభాతవార్త : ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఇంటింటికి చేరేలా బీఆర్ఎస్ నాయకులు, అధికారులు కృషి చేయాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ పేర్కొన్నారు. లాలాపేట్ ప్రొ.జయశంకర్ స్టేడియంలో మంగళవారం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. షాదిముబారక్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు ముఖ్య అతిథులుగా హాజరైన పద్మారావుగౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు షాదిముబారక్,కళ్యాణ లక్ష్మి పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ప